వైఎస్సార్ సీపీలోకి చేరికలు

జగన్ హామీ.. జనం నమామి..
పసుపుపతికి తప్పదు సుమీ.. ఘోర ఓటమి

- ఎమ్మెల్యే బాలినేని సమక్షంలో చేరిన రామభక్త భజన బృందం

ఒంగోలు: టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు సైతం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. తాజాగా స్థానిక గాంధీరోడ్డులోని రామభక్త భజన బృంద సభ్యులు మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. నగర చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తడవర్తి వాసు, శ్రీబాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్నారు. వారంతా వృద్ధులు కాగా, పెండ్యాల సత్రంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటారు. ఈ సందర్భంగా పెండ్యాల సత్రం గురించి వారినడిగి బాలినేని తెలుసుకున్నారు. కాస్త మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని, అయినప్పటికీ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగిస్తున్నామని వారు వివరించారు. మొత్తం 150 మంది భక్తులు నిత్యం భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలినేని దంపతులు మాట్లాడుతూ పెండ్యాల సత్రం పునర్వైభవానికి తమ వంతు సహకారం అందిస్తామని వారికి హామీ ఇచ్చారు.



బాలినేని దంపతుల సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న రామభక్త భజన బృంద సభ్యులు

పులికొండలో చేరిన వారిని ఆహ్వానించిన మంత్రి మేరుగు నాగార్జున...

చీమకుర్తి: మండలంలో తాజాగా మంగళవారం పులికొండ గ్రామంలో టీడీపీకి చెందిన 5 కుటుంబాల వారు చీమకుర్తిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పుకుని వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి అండగా నిలబడి సంతనూతలపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే ఇప్పుడొస్తున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు దేవినేని మల్లికార్జునరావు, పార్టీ రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రావి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ ఎం.రాజేంద్ర, సంకె శ్రీనివాసరావు, దేవయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పులికొండలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

ఈతముక్కలలో వైఎస్సార్ సీపీలోకి పది కుటుంబాలు...

ఈతముక్కల (కొత్తపట్నం): ఈతముక్కల గ్రామం చెంచుపాపాయిపాలేనికి చెందిన పది టీడీపీ కుటుంబాలు జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి రవీంద్రరెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బుచ్చింగారి విజయ్, ఆవుల ప్రసాద్, కూనంగారి బాబులు, బుచ్చింగారి యానాది, కూనంగారి వెంకటేశ్వర్లు, కూనంగారి చిన్నరాముడు, కూనంగారి ఏడుకొండలు, బుచ్చింగారి సురేష్, బుచ్చింగారి శ్రీను, కొండూరి సోమయ్య, కె.ప్రసాద్ ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ మత్స్యకార యూనియన్ జిల్లా అధ్యక్షుడు అక్కంగారి వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ రావుల భాగ్యలక్ష్మి, తుమ్మ పుల్లయ్య, అడిగోపుల రవి, రావుల కుమారి, సోషల్ మీడియా మండల కో కన్వీనర్ స్వర్ణ సుబ్బారావు, గిరిస్వాములు, తుమ్మ శివపాదం, కవర్తపు స్వాములు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే బాలినేని కోడలు శ్రీకావ్య
- సర్వేరెడ్డిపాలెంలో ఎన్నికల ప్రచారం

ఒంగోలు రూరల్: గత ఐదేళ్లుగా వైఎస్సార్ సీపీ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు శ్రీకావ్య తెలిపారు. మంగళవారం ఒంగోలు మండలంలోని సర్వేరెడ్డిపాలెంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదలకు కనీవినీ ఎరుగని స్థాయిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేశారని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండే నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి అని, ఆయనను గెలిపించడం ద్వారా నిరుపేదలకు మంచి జరుగుతుందని తెలిపారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి మనసున్న మంచి నాయకుడని, జిల్లా అభివృద్ధికి పాటుపడేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వారిని గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం తమ బాధ్యత అని భావించే ఈ ఇద్దరు నాయకులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒంగోలు, యరజర్లకు రహదారి నిర్మించారని, నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను ఆధునికీకరించారని, అదనపు తరగతి గదులు నిర్మించారని తెలిపారు. పాలసేకరణ కేంద్రం ఏర్పాటుతో పాడి రైతులకు గిట్టుబాటు ధరలు లభిస్తున్నాయని, డ్వాక్రా మహిళలకు అత్యధికంగా రుణాలివ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఎంపీపీ మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చుంచు రామకృష్ణ, కన్వీనర్ సోమశేఖర్, మండల నాయకులు కాకుమాను ఆదిశేషయ్య, బసివిరెడ్డి, రాయపాటి అంకయ్య, సాంబశివరావు, కట్టా గోపి, మన్నె శ్రీనివాసరావు, మదన్, యరజర్ల సర్పంచ్ రాములమ్మ శ్రీనివాసులు, ప్రభాకర్ పాల్గొన్నారు.



సర్వేరెడ్డిపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

ఫ్యాన్‌కు ఓటేస్తేనే సంక్షేమం, అభివృద్ధి

- ఒంగోలు 30వ డివిజన్‌లో ఎమ్మెల్యే బాలినేని సతీమణి శచీదేవి ఎన్నికల ప్రచారం

ఒంగోలు అర్బన్: ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగాలంటే ప్రజలంతా వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రెండోసారి జగన్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి కోరారు. మంగళవారం స్థానిక 30వ డివిజన్ సీతారామపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాలినేనికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఒంగోలు నగర అభివృద్ధి బాలినేని శ్రీనివాసరెడ్డితోనే సాధ్యమని తెలిపారు. 30వ డివిజన్ కార్పొరేటర్ చంద్రకళ, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మురళితో కలిసి డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒంగోలు నగరపాలకసంస్థ పరిధిలోని 22 వేల మంది పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల స్థలాలు అందజేసిన బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపిస్తే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయా స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు ప్రతిరోజూ తాగునీరు ఇచ్చేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



ఒంగోలు 30వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న బాలినేని శచీదేవి

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
డిస్ట్రిక్ట్ కోర్టు బ్రాంచి-10311, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

స్వాధీనత ప్రకటన

(స్థిరాస్తి కొరకు) Appendix IV క్రింద యాక్ట్ రూల్-8(1) మరియు (2)

[illegible] ... 31-10-2023 నాటికి రూ.30,42,784/- [illegible] ... 5-278 ... 523001 ... 7-734 ... 202 ... 523002 ... 520008. Home Loan A/c No: 39685168502 [illegible] 31-10-2023 [illegible]

[illegible] రూ.1,54,500/- [illegible]

[illegible] 13(4) [illegible] 2002 [illegible] 02-05-2024 [illegible]

[illegible] 31-10-2023 నాటికి రూ.30,42,784/- [illegible]

స్థిరాస్తి వివరణ

[illegible] 7-734 ... 202 ... 1089 ... 263.29 ... 33.16 ... 8270/2020 ... 30-09-2020 ... -31 ... -77 ... -31 ... -77 [illegible]

ప్లాట్ నెం. 202 హద్దులు: [illegible]

ప్రదేశం : ఒంగోలు
తేది : 02-05-2024

అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

దివ్యాంగుల ఓటింగ్ పెంచేలా చర్యలు తీసుకోవాలి

- నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా

ఒంగోలు సెంట్రల్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో దివ్యాంగుల ఓటింగ్ శాతం పెంచాలని పలు మార్లు రాష్ట్ర ఎన్నికల సంఘ కార్యాలయానికి విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన రాష్ట్ర ఎన్నికల సంఘ కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ మీనాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ దివ్యాంగుల ఓట్లు హక్కు వినియోగించుకోవటానికి వీలుగా వీల్ చైర్స్, ర్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నామని ఆర్బాటాలు చేశారు కానీ దివ్యాంగుల ఇంటికి వెళ్లి పరిశీలించి మంచాలకు పరిమితమైన వారికి ఓటు హక్కు ఇంటి నుంచే కల్పించే విషయమై తగిన చర్యలు తీసుకోవటంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఏప్రిల్ 1, 26 తేదీల్లో పలు మార్లు ఎన్నికల కమిషన్ కార్యాలయానికి విన్నవించినా తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా ప్రవర్తించిన ఎన్నికల కమిషన్, కార్యాలయ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

Format C-1

(for candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate: **MERUGU NAGARJUNA**

Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **Legislative Assembly-2024**

Name of Constituency : **107-Santhanuthalapadu (SC)**

I **MERUGU NAGARJUNA,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of the Court	Case No & dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	IV ADDL. CHIEF METRO POLITAN MAGISTAR-ATE, VISAKHA-PATNAM	C.C.No. 1644/2008, III Town Police Station, Visakha-patnam.	After completion of trial and arguments the case was ended in acquittal.The aggrieved party preferred Crl.A.No.293 /2022 on the file of Hon'ble High Court of AP.	Under Sections 341, 323, 379, 506 and 504 read with Sec.34 IPC. Description: Vadlamuri Krishna Swaroop made a complaint against 12 persons including Merugu Nagarjuna showing him as 8th accused under the above mentioned sections. The SHO III Town Police Station registered the complaint under the crime No.366/2004 and investigated the case.After thorough investigation, the SHO III Town Police Station referred it as a FALSE CASE. Then the defacto complainant Vadlamuri Krishna Swaroop made a protest complaint before the Hon'ble IV Met-ropolitan Magistrate, Visakhapatnam. The Hon'ble Magistrate took the com-plaint on file in C.C.No.1644/2008. The entire case was transferred to Spl. Court for trial criminal cases re-lated to MPs and MLAs, Vijayawada on 30.4.2019 and the same was re-numbered as C.C.No.28/2019 on the file of Spl. Court for trial criminal cases related to MPs and MLAs, Vijayawada. After completion of trial and arguments the case was ended in acquittal. The aggrieved party preferred Crl.A.No.293/ 2022 on the file of Hon'ble High Court of AP.
2	II Addl. Judl. Magistrate of First Class, Tenali.	C.C.No. 605/2018 SHO, Vemuru Police Station	Case is stayed by Hon'ble High Court of AP in I.A.No. 2/2022 in Crl.P.No. 4973 of 2022.	Under Section 177 IPC and section 125 (A) of Representative of People's Act, 1951 r/w 156 (3) Cr.P.C. Description: Vegolu Suribabu made a complaint against Merugu Nagarjuna under section 125 (A) of RP Act r/w 156 (3) Cr.P.C and under Sec.177 IPC. The Station House Officer investigated the case and filed a charge sheet under Sec.177 IPC before II Addl. Judl. Magistrate of First Class, Tenali. The Hon'ble II AJMFC, Tenali framed charges on 19.11.2018 and the case is posted to 23.4.2019 for issuing summons to witnesses. At this stage the entire case was transferred to VIII ADJ Court, Vijayawada (Spl. Court for trial criminal cases related to MPs and MLAs, Vijayawada) and the same was re-numbered as C.C.No.5 of 2020. At present the case is stayed by Hon'ble High Court of AP in I.A.No.2/2022 in Crl.P.No.4973 of 2022.
3	Charge sheet not filed. Court Name: VIII Addl. Chief Metropolitan Magistrate Court, Gajuwaka.	Crime No. 81 of 2019 SHO, Duvvada Police Station	The said case is under investigation and no charge sheet or final report filed before the VIII Addl. Chief Metropolitan Magistrate Court, Gajuwaka.	Under Sections 427, 420, 447, 465, 468, 471, 474 read with Sec.34 IPC and under Sec.156 (3) Cr.P.C. Description: One Rama Subbaiyar made a private complaint before VIII Addl. Chief Metropolitan Magistrate Court, Gajuwaka. against Munnangi Lakshmi Kantham and 3 others in which Meruga Nagarjuna is A3 under Sections 427, 420, 447, 465, 468, 471, 474 read with Sec.34 IPC and the same was forwarded to the Station House Officer, Duvvada Police Station under Sec.156 (3) Cr.P.C for investigation. The Station House Officer, Duvvada Police Station registered the same as a case in Cr.No.81/2019 under Sections before 427, 420, 447, 465, 468, 471, 474 read with Sec.34 IPC. The said case is under investigation and no charge sheet or final report filed before the VIII Addl. Chief Metro politan Magistrate Court, Gajuwaka.

(B) Details about cases of conviction for criminal offences

Sl No	Name of Court & date (S) of order(S)	Description of Offence(S) & Punishment imposed	Maximum punishment Imposed
	NIL	NIL	NIL

Sd/- MERUGU NAGARJUNA
107-SANTHANUTHALAPADU (SC) CONSTITUENCY, ANDHRA PRADESH.